www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 24 నవంబర్ 2023






## లోపల పేజీల్లో...



ఓటీటీ (వెబ్‌సిరీస్)

... 5వ పేజీలో





అమితాబ్ నటించిన 60సినిమాల రీళ్ల రహస్యం ... 6వ పేజీలో

# కటౌట్ కాదు .. కంటెంట్
# చిన్న సినిమాల పెద్ద విజయం





బన్నీ కోసం త్రివిక్రమ్

# కటౌట్ కాదు.. కంటెంట్
# చిన్న సినిమాల.. పెద్ద విజయం

1980వ దశకంలో కనిపించిన పల్లెటూరి వాతావరణంలో తీసిని సినిమాలు.. 1990 తర్వాత కనుమరుగయ్యాయి. 2000 నాటికి గ్రాఫిక్స్తో సినిమాలు బెంబేలెత్తిపోయాయి. త్రీడి, ఫోర్డీ, 6డీ వరకు సినిమాలు వెళ్లాయి. ఆ తర్వాత వందల కోట్లతో భారీ బడ్జెట్సినిమాలు తెరకెక్కాయి. హాలివుడ్, బాలివుడ్తోనూ టాలివుడ్ పోటీ పడుతున్నట్లే పరుగులు తీసింది. పెద్ద సినిమా తీస్తున్నాం.. అంటూ చెప్పుకొచ్చినప్పటికీ సినిమాలోని కథనం ఎక్కడో ఓ చోట పాత సినిమాతో బంధం వేసుకున్నట్లే కనిపించింది. దీంతో గ్రాఫిక్స్ కంటికి ఇంపుగా మారింది. అంతేకానీ, సినిమాలో కొత్తదనాన్ని మాత్రం ప్రేక్షకుడు ఆస్వాదించలేకపోయాడు. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. కెరీర్ లో ఎన్ని సినిమాలు చేసినా హిట్ కొట్టడానికి అష్టకష్టాలు పడిన కుర్ర హీరోలు.. రొటీన్ సినిమాలు చేస్తూ.. బోర్ కొట్టిస్తున్న చిన్న హీరోలు ఇప్పుడు కొత్త కంటెంట్ తో తెర మీదకు వచ్చారు. కేవలం కాన్సెప్ట్ తోనే సినిమా మీద ఇంట్రస్ట్ కల్గించారు. అది చిన్న సినిమా అంటే తీసిపారేసిన వారంతా.. విడుదలైన తర్వాత బ్లాక్ బస్టర్ కలెక్షన్లతో కొత్త ట్రెండ్ సెట్ కావడంతో.. ఇప్పుడు దిల్ రాజు వంటి పెద్ద నిర్మాతలు కూడా చిన్న సినిమాలకు ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితికి వచ్చింది.

నిజానికి, స్టార్ హీరోలు, పెద్ద గ్రాఫిక్స్, అంచనాలకు మించి మిరుమిట్లు గోలిపించే విధంగా సెట్లతో వస్తున్న సినిమాలపై భారీ అంచనాలు వస్తుంటే.. చిన్న హీరోల సినిమాల్ని ఎవరు చూస్తారు అనే ప్రచారం తప్పు అని రుజువు అయింది. గతంలో రిలీజ్ చేసినా ఏదో ఒకటి రెండు రోజులు తప్ప గట్టిగా వారం రోజులు థియేటర్లో ఉండే పరిస్తితి లేదు. అలాంటిది ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. లేటెస్ట్ గా రిలీజ్ అయిన చిన్న సినిమాలన్నీ ఏదో ఒక స్పెషల్లీ కంటెంట్ తో గ్యారంటీ సక్సెస్ అనే పదానికి నిదర్శనంగా మారుతున్నాయి.

### అవార్డు దాకా వెళ్లాయి

ఎలాంటి ప్రచార అర్భాటాలు, అంచనాలు లేకుండా వచ్చిన చిన్న సినిమాలు విశ్వ వినీలాన నిలిచాయి. జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను దక్కించుకున్నాయి. ఉప్పెన, కొండపొలం సినిమాలతో ఎమోషనల్ కంటెంట్ చూపించారు. ఉప్పెన, కొండపొలం సినిమాలకు అవార్డులు వచ్చిన విషయం చిత్ర పరిశ్రమలో కొంత ఊహించనిదే.

### పెద్ద సినిమాలు వచ్చినా.. స్మాల్ మూవీస్ హవా

రవితేజ భారీ బడ్జెట్ తో తెరెకెక్కించిన ఖిలాడి సినిమాతో పోటీ పడి రిలీజ్




అయిన డీజే టిల్లు.. ఖిలాడిని పక్కకి నెట్టి హౌస్ ఫుల్ అయ్యింది. యూత్ ఫుల్ ఎలిమెంట్స్ తో పాటు కామెడీ ఆకట్టుకోవడంతో ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అయ్యి బంపర్ హిట్ అయ్యింది. ఆ తర్వాత రొటీన్ కమర్షియల్ సినిమాలు చేసిన విష్వక్.. ఫ్యామిలీ ఎంటర్ టైనర్ రూపంలో అశోక వనంలో అర్జున కళ్యాణం అనే పేరుతో వచ్చిన చిన్న సినిమా కూడా కొంతకాలం ఆకట్టుకుంది. వరుసగా రెండేండ్ల నుంచి చిన్న సినిమాలు భారీ విజయం నమోదు చేసుకుంటున్నాయి. భారీ బడ్జెట్ సినిమాలకు పోటీగా చిన్న బడ్జెట్ సినిమాలు కూడా అదే తరహాలో కలక్షన్స్ సాధిస్తూ నిర్మాతలకు మంచి లాభాలను తెచ్చిపెడుతున్నాయి. స్టార్ హీరోల సినిమాలు ఓ రేంజ్ హిట్ అయితేనే తప్ప కలక్షన్స్ అంతగా రావు. కాని చిన్న సినిమాలు బాగుంది అని అనిపించుకుంటే చాలు సినిమా బడ్జెట్ కి మూడింతలు వసూలు చేసి అదరగొడుతున్నాయి. అందుకే స్టార్ ప్రొడ్యూసర్స్ సైతం చిన్న సినిమాలకు సెపరేట్ ప్రొడక్షన్ హౌజ్ ని కూడా క్రియేట్ చేస్తున్నాయి. సినిమా రిలీజ్ కు ముందే సినిమా మంచి లాభాలతో సెల్ అవుతూ సేఫ్ బిజినెస్ జరుగుతుంది. అల్లు అరవింద్ లాంటి ప్రొడ్యూసర్ కే చిన్న సినిమాల మీద ప్రేమ పెరిగిందంటే ఇక చిన్న సినిమాలకు కూడా మంచి రోజులొచ్చినట్టే. కుర్ర హీరో.. కొత్త దర్శకుడు కాని పెద్ద బ్యానర్లో సినిమా. ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్ ఇదే. స్టార్ హీరోల సినిమాలు తీసే ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్న ఆ బ్యానర్లు చిన్న సినిమాలు తీయడం వలన చిన్న హీరోలు కూడా స్టార్ స్టేటస్ కి ఎగబ్రాకుతున్నారు. కమర్షియల్ పంథాలో ఆలోచించి తీసేవి చిన్న సినిమాలే అయినా పెద్ద విజయాలను అందుకుంటూ మంచి లాభాలను పొందుతున్నారు.

### అంచనాలు బోల్తా

భారీ బడ్జెట్, హంగామా ప్రచారం, అదిరిపోతుందనుకునే క్లైమాక్స్, లాజిక్ మిస్ అయ్యే ఫైట్స్ ఇలా వచ్చిన భారీ బడ్జెట్ సినిమాలు బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. ఇటీవల కాలంలో విడుదల ఆయిన పెద్ద హీరోల సినిమాల పరిస్థితి దాదాపుగా అదే పరిస్థితి. కానీ, తక్కువ బడ్జెట్ తో తెరకెక్కించిన చిన్న చిత్రాలే ప్రేక్షకుల మనసులు దోచుకుంటున్నాయి. కేవలం మౌత్ పబ్లిసిటీ మాత్రమే చిన్న చిత్రాలు ను సేఫ్ జోన్లో వుంచుతున్నాయి. ప్రముఖ నిర్మాత అంటూ పిలుచుకునే దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా స్ఫూర్తి చిన్న చిత్రాలు నిర్మించే నిర్మాతలకు కొండంత అండగా నిలిచింది. ఇక, ఇటీవల విడుదల అయిన కీడా కోలా, మా ఊరి పొలిమేర– 2 సినిమాలు ప్రేక్షకుల ఆదరణ పొందాయి. హీరో చైతన్య నటించిన కీడా కోలావిడుదల అయిన మొదటి రోజే రూ.ఆరు కోట్లు వసూలు చేసి బయ్యర్లకు కాసుల పంట పండించింది. క్రైమ్ కామెడీ సినిమాలు తీయడంలో ఎక్స్పర్ట్ గా పేరు గాంచిన తరుణ్ భాస్కర్ ఖాతాలో మరో సూపర్ హిట్ సినిమా వచ్చి చేరింది. ఇందులో హాస్య బ్రహ్మ బ్రహ్మానందం ఇందులో కీలక పాత్ర పోషించారు. మా ఊరి పొలిమేర – 2 కూడా చక్కని విజయం సాధించింది. మొదటి పార్ట్ సినిమా ప్రస్తుతం డిస్నీ హాట్ స్టార్‌లో ఇంకా స్ట్రీమింగ్ అవుతోంది.






### ఇలా వచ్చి.. అలా సక్సెస్

2023లో తొలి నాళ్లలోనే పెద్ద హీరోల సినిమాల నుంచి ఊహించని హిట్ల వరకు వైవిధ్యభరితమైన చిత్రాలను ప్రేక్ష కులు చూసారు. భారీ అంచ నాలున్న కొన్ని సినిమాలు అంచనాలను అందుకోవడంలో విఫలమైనా, చిన్న సినిమాలు బ్లాక్ బస్టర్స్‌గా నిలిచాయి. జనవరిలో, సంక్రాంతి పండుగ సందర్భంగా ఇద్దరు లెజెండరీ నటులు చిరంజీవి, బాలకృష్ణ ఒకరితో ఒకరు పోటీ పడ్డారు. నందమూరి బాలకృష్ణ 'వీరసింహా రెడ్డి', మెగాస్టార్ చిరంజీవి 'వాల్టెయిర్ వీరయ్య' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదే సమయంలో సంతోష్ శోభన్ యొక్క 'కళ్యాణం కమనీయం' మరియు సుధీర్ బాబు యొక్క 'వేట' వంటి చిన్న సినిమాలు వచ్చాయి. ఆ తర్వాత సందీప్ కిషన్ యొక్క పాన్ ఇండియా చిత్రం మైఖేల్ ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది, కానీ, హాస్యనటుడు సుహాస్ నటించిన 'రైటర్ పద్మభూషణ్' సానుకూల సమీక్షలను అందుకుంది. 'బుట్ట బొమ్మ' శాశ్వత ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది, ప్రముఖ తమిళ నటుడు ధనుష్ 'సర్'తో తెలుగులోకి అడుగుపెట్టాడు, అందులోని కంటెంట్ మరియు పాటలకు ప్రశంసలు అందుకున్నాడు. కిరణ్ అబ్బవరం యొక్క 'వినరో భాగ్యము విష్ణు కథ' మరియు సంతోష్ శోభన్ యొక్క 'శ్రీదేవి శోభన్ బాబు' ఫర్వాలేదనిపించాయి.

2వ పేజీలో...

**మొదటి పేజీ తరువాయి...**

## బలగం బలం

ఇక మార్చిలో బలగం విడుదలైంది, ఇది తెలంగాణ నేపథ్యం యొక్క సారాంశం కారణంగా దృష్టిని ఆకర్షించిన చిన్న చిత్రం. జబర్దస్త్ ఫేమ్ వేణు యెల్దండి దర్శకత్వం వహించిన ఈ చిత్రం తెలంగాణ గ్రామీణ జీవితంలోని గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేసింది. అంతర్జాతీయ గుర్తింపు




పొందింది. 'బలగం'తో పాటు, సోహెల్ యొక్క 'ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు' తెరపైకి వచ్చింది, కానీ ప్రభావం చూపలేకపోయింది.

## ఫేమస్ అయ్యారు

ఛాయ్ బిస్కెట్ పేరుతో ముందు ఒక వెబ్ సైట్ పెట్టి.. అందులో క్రియేటివ్ పోస్టులు పెడుతూ తెలుగు నెటిజన్లు ఆకర్షించి ఆపై షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్లు తీస్తూ తమ అభిరుచిని చాటుకుని ఆదరణను పెంచుకున్నారు అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర. మంచి కంటెంట్ ఇస్తే కొంచెం ఆలస్యం అయినా బలమైన ఫ్యాన్ బేస్ పెరుగుతుందనడానికి ఛాయ్ బిస్కెట్ సంస్థే ఉదాహరణ. ఈ సంస్థ నుంచే సుహాస్, సందీప్ రాజ్ లాంటి ఎంతోమంది ప్రతిభావంతులు ప్రతిభ చాటుకుని సినిమాల్లోకి అడుగు పెట్టారు. అక్కడా సక్సెస్ అయ్యారు. ఛాయ్ బిస్కెట్ అధినేతలు ఇప్పటికే మేజర్‌తో ఫిలిం ప్రొడక్షన్లోకి కూడా దిగారు. మహేష్ బాబుతో కలిసి అనురాగ్, శరత్ నిర్మించిన ఈ చిత్రం పెద్ద సక్సెస్ అయి ఛాయ్ బిస్కెట్ సంస్థకు టాలీవుడ్లో ఘనమైన ఆరంభాన్నిచ్చింది. ఈ సంస్థ సోలోగా రైటర్ పద్మభూషణ్ అనే చిన్న సినిమాను నిర్మించింది. సుమంత్ ప్రభాస్ నటించిన 'మేమ్ ఫేమస్' మే 26న విడుదలై కమర్షియల్గా విజయం సాధించడమే కాకుండా మహేష్ బాబు నుండి సుమంత్కి ఆఫర్ను కూడా అందుకుంది. దురదృష్టవశాత్తు, అక్కినేని హీరోలు వరుస ఫ్లాప్లతో నిరాశను ఎదుర్కొన్నారు, నాగ చైతన్య యొక్క 'కస్టడీ' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసినా.. ఫలితం లేదు. అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. హిట్ కాంబినేషన్లో పేరు తెచ్చుకున్న గోపీచంద్, అల్లరి నరేష్ వరుసగా 'రామ బాణం', 'ఉగ్రం' చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించలేక పోయారు. 'మళ్లీ పెళ్లి,' 'కథ వెనుక కథ,' మరియు 'భువన విజయం' వంటి ఇతర విడుదలలు శాశ్వత ప్రభావం చూపకుండానే వచ్చి పడిపోయాయి. కానీ, మేమ్ ఫేమస్ మాత్రం ఎంతటి ఘన విజయాన్ని దక్కించుకున్నదో చూశాం.



ఇదే సమయంలో పలు డబ్బింగ్ సినిమాలు ప్రేక్షకులను అలరించాయి. విజయ్ యొక్క 'వారసుడు,' అజిత్ యొక్క 'తెగింపు,' మరియు మణిరత్నం యొక్క 'పొన్నియిన్ సెల్వన్: ' వంటి చిత్రాలు దృష్టిని ఆకర్షించాయి. విజయవంతమైన చిత్రానికి సీక్వెల్ అయిన విజయ్ ఆంటోని 'బిచ్చగాడు 2' మరియు '2018' మలయాళ చిత్రం సానుకూల స్పందనలను అందుకుంది.



తాజాగా సితార ఎంటర్టైన్మెంట్స్ మ్యాడ్ సినిమాకు అదిరిపోయే టాక్ వచ్చింది. ఈ సినిమాకు కాలేజ్ బ్యాచ్లు క్యూ కట్టారు. కాలేజ్ డ్రామానే అయినా కూడా అక్కడక్కడా అరకొర బూతులను పండించినా.. ప్రేక్షకులు రిసీవ్ చేసుకున్నారు. మరోవైపు సిద్ధార్థ్ చిన్నా సినిమాకు చాలా మంచి టాక్ వచ్చింది. అసలు సిద్దూ కెరీర్లోనే ఇది బెస్ట్ సినిమా అంటున్నారు విమర్శకులు.



## మురిపించిన బేబీ

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఎస్కేఎన్ నిర్మించిన చిత్రం బేబీ. ఈ చిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ప్రీమియర్ షోల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. ఇక ఈ సినిమా మొదటి రోజు రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ అయింది. దీంతో సినిమాకు ప్రేక్షకులు పెద్ద హిట్ ఇచ్చారు. ఈ ఇయర్ కల్ట్ బ్లాక్బస్టర్ మూవీగా సూపర్ సక్సెస్ అందుకున్న చిత్రం బేబీ. సాయి రాజేశ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా రూ. 90 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి.. చిన్న సినిమాలలోనే అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఈ సక్సెస్ కిక్కులో నిర్మాత ఎస్కేఎన్ మరో కారుని అదీ కూడా బెంజ్ కారుని దర్శకుడికి గిఫ్ట్గా ఇచ్చిన విషయం చిత్ర పరిశ్రమలో తెలిసిందే.



(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# పల్లవి ప్రశాంత్‌పై దారుణమైన కామెంట్లు... బాడీ షేమింగ్ చేసిన ఆ కంటెస్టెంట్లు ఎవరంటే?

బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 షో ఉల్టాపుల్టా అంటూ వచ్చి అందిరనీ తెగ అలరిస్తోంది. అద్భుతమైన టాస్కలు ఇస్తూ.. అంతకు మించిన ట్విస్టులతో రసవత్తరంగా మారుస్తోంది. ముఖ్యంగా ఎప్పటికప్పుడు సరికొత్త ఛాలెంజ్‌లు ఇస్తూ కంటెస్టెంట్ల నుంచి కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్‌ను లాగేస్తున్నారు. ముఖ్యంగా నామినేషన్లతో వాళ్లలో వాళ్లకు గొడవలు పెట్టి బుల్లితెర ప్రేక్షకులకు ఎంజాయ్ మెంట్ ను అందిస్తున్నారు.

చ్చాడు. అయితే ఇదంతా సీరియస్‌గా కాదులెండి.. కామెడీగానే. పల్లవి ప్రశాంత్ గడ్డం, జుట్టు బాగా పెంచు కుంటున్నాడు. ఈక్రమంలోనే వాటిని ఓ షేప్ చేశాడు. దాన్ని చూపించేందుకు హౌస్ మేట్స్ వద్దకు వచ్చాడు. ముఖ్యంగా రతికా రోజ్, అంబటి అర్జున్, అమర్ దీప్, గౌతమ్ కృష్ణలు ఓ వద్ద కూర్చొని ఉండగా వారి దగ్గరకు వెళ్లాడు.





ఈరోజుటితో కాస్త నామినేషన్ల వేడి తగ్గింది అనుకునే లోపే బిగ్ బాస్ షోలో మరో విషయం జరిగింది. అదేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.


కామన్ మ్యాన్ గా రైతుబిడ్డగా... పల్లవి ప్రశాంత్ మొదటి వారంలోనే బిగ్ బాస్ ఇంట్లోకి అడుగు పెట్టాడు. అయితే అంతా కలిసి ఆయనను కార్నర్ చేయడంతో బయట ఆయనకు విపరీతమైన పాజిటివిటీ వచ్చింది. అంతా కలిసి రైతుబిడ్డను కావాలని వేధిస్తున్నారంటూ.. పెద్ద ఎత్తున చర్చ సాగింది. ఇలా విపరీతమైన స్థాయిలో పల్లవి ప్రశాంత్ కు ఫ్యాన్స్ పెరిగారు. ఇక అప్పటి నుంచి ఆయన అద్భుతమైన ఆట ఆడుతూ టాప్ లో ఉంటున్నాడు. కచ్చితంగా టాప్ 5లో కూడా ఉంటాడనే టాక్ నడుస్తోంది. ఇదంతా ఇలా ఉండగా.. తాజాగా హౌస్ మేట్స్ ఈయనపై మరోసారి విరుచుకు పడ్డారు.

ముఖ్యంగా రైతుబిడ్డ పల్లవి ప్రశాంత్ పై దారుణమైన కామెంట్లు చేశారు. ఆయన రాకేసిన చింత పిక్కలా ఉంటాడంటూ అంబటి అర్జున్ అనగా... అమర్ దీప్ కూడా ఆయనకు వంత పాడాడు. ఓవైపు రాకేస్తే.. ఎలా కనిపిస్తుందో అచ్చం అలాగే కనిపిస్తున్నాడంటూ చెప్పుకొ

ఎట్లుంది నా గడ్డం, జుట్టు అంటూ అడిగాడు. అది చూసిన వెంటనే అంబటి అర్జున్ ఫన్నీగా స్పందిం చాడు. జుట్టు మొత్తం పైకి ఉబ్బినట్లుగా కనిపిస్తోం దని.. ముఖం అంతా లోపటికి వెళ్లిపోయిందని అన్నాడు. ఆ తర్వాత వెంటనే రాసేకిన చింత పిక్కలా కనిపిస్తున్నావురా అంటూ ఫన్నీగా కామెంట్లు చేశాడు. అమర్ దీప్ కూడా అంబటి అర్జున్ చేసిన కామెంట్ నే మరోసారి చెప్పాడు. దానికి పల్లవి ప్రశాంత్ ఫుల్లుగా నవ్వుకుంటూ కూర్చున్న గౌతమ్ కృష్ణపై పడి పడుకుంటాడు. ఎపిసోడ్ లో ఈ వీడియో రాకపోయినప్పటికీ.. నెట్టింట వైరల్ గా మారింది.

గతంలో పల్లవి ప్రశాంత్ ను కాస్త దూరం పెట్టిన వాళ్లంతా ఇప్పుడు అతడితో బాగానే ఉంటున్నారు. చక్కగా కలిసిపోతూ.. ఆయననూ తమలో కలువుకున్నారు. లోపల ఇష్టం ఉన్నా లేకపోయినా జనాల్లో మార్కులు కొట్టేసేందుకు రైతుబిడ్డతో బాగానే వ్యవహరిస్తున్నారు. బయటకు వచ్చాక కూడా పల్లవి ప్రశాంత్ తో స్నేహం ఇలాగే కొనసాగిస్తే.. నిజంగానే వారు ఇతడితో స్నేహం చేసినట్లేనని చాలా మంది అనుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.





## అంబటి అర్జున్ షాకింగ్ డెసీషన్.. హౌస్లో ఉన్నంతకాలం ఆ కంటెస్టెంట్‌తో కలవడట!



బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 షోలో ప్రస్తుతం 12వ వారం నామినేషన్లు కొనసాగుతున్నాయి. గత రెండు వారాలుగా రసవత్తరంగా షో సాగుతుండగా.. అదిరిపోయే ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా పదో వారం ఫ్యామిలీ వీక్.. ఆ తర్వాత ఎవిక్షన్ పాస్ కోసం జరిగిన పోటీల్లో అనేక గొడవలు జరిగాయి. కంటెస్టెంట్ల మధ్య జరిగిన వార్ లతో ఇల్లంతా హీటెక్కిపోగా.. ఆదివారం కాస్త చల్లబడింది. కానీ దాన్ని పూర్తిగా కంటెస్టెంట్లు ఆస్వాదించేలోపే మరోసారి వారి మధ్య నిప్పు పెట్టాడు బిగ్ బాస్.



వులికి బాగా ఆకలి వేస్తుంది.. తగిన కారణాలు చెప్పి ఇద్దిరిని నామినేట్ చేయండంటూ చెప్పి కంటెస్టెంట్లు గొడవ పడేలా చేశాడు. నామినేషన్స్ వచ్చాయంటే బిగ్ బాస్ ఇంట్లో జరిగే రచ్చ అంతా ఇంతా కాదు. ఎప్పటిలాగే ఈ వారం కూడా నామినేషన్లు యమా హాట్ గా సాగాయి. హౌస్ మేట్స్ అంతా ఫౌల్ గేమ్ ఆడాడని.. ఫ్రీ ఎవిక్షన్ పాస్ పోగొట్టుకున్న యావర్ పై పడ్డారు. ఎక్కువ నామినేషన్లు ఈవారం ఆయనకే వచ్చాయి. ఇదంతా చాలదన్నట్లు మరో రాయి కూడా ఆయనపై పడింది. అదేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సీరియల్ బ్యాచ్ కు చెందిన అంబటి అర్జున్ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఇంట్లోకి అడుగు పెట్టారు. అయితే గతంలో అన్ని ఎపిసోడ్ లు చూసి వచ్చిన ఆయన ప్రజలను తనవైపు తిప్పుకునేలా గేమ్ ప్లే చేశారు. ముఖ్యంగా అమర్ దీప్ ను టార్గెట్ చేసి శివాజి, ప్రిన్స్, పల్లవి ప్రశాంత్ లతో స్నేహం కొనసాగించాడు.

ప్రియాంక, శోభాశెట్టిలతోనూ నార్మల్ గానే ఉన్నాడు. అయితే రోజులు గడుస్తున్నా కొద్దీ ఆయన తన అసలు స్వరూపాన్ని చూపిస్తున్నారు. క్లోజ్ గా ఉన్న వాళ్లనే నామినేట్ చేస్తూ అందరికీ షాకిస్తున్నారు.

ముఖ్యంగా మొన్నటి వారంలో పల్లవి ప్రశాంత్ ను టార్గెట్ చేసిన అంబటి అర్జున్ ఇప్పుడు తాజాగా ప్రిన్స్ యావర్ ను టార్గెట్ చేశాడు. ఫౌల్ గేమ్ ఆడావు అంటూ నామినేట్ చేశాడు. ఈక్రమంలోనే ప్రిన్స్ యావర్ టర్న్ రాగా.. అమర్ దీప్ తో పాటు అంబటి అర్జున్ ను నామినేట్ చేస్తున్నట్లు చెప్పారు. ఈక్రమంలోనే వీరిద్దరి మధ్య హాట్ వార్ సాగినట్లుగా అర్థం అవుతోంది. అయితే వీరిద్దరి మధ్య ఏం జరిగింది అనేది పూర్తిగా తెలియకపోయినప్పటికీ... అంబటి అర్జున్ ఓ షాకింగ్ డెసీషన్ తీసుకున్నారు. దాన్ని మనం ఈరోజు విడుదల అయిన ప్రోమో చివరలో చూడవచ్చు.

బిగ్ బాస్ హౌస్ లో ఉన్నంత కాలం అంబటి అర్జున్ ప్రిన్స్ యావర్ తో మాట్లాడనని... కలవని చెప్పాడు. ఇదంతా చూస్తుంటే యావర్ అన్న మాటలకు అంబటి అర్జున్ చాలా ఫీల్ అయినట్లు అర్థం అవుతుంది. అందుకే ఈ డెసీషన్ తీసుకున్నారని తెలుస్తోంది. ఈరోజుటి ఎపిసోడ్ చూస్తే తప్ప పూర్తిగా ఏమైందో తెలియదు. చూడాలి మరి ఏం జరిగిందో, ఎం జరగబోతుందో.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 24 నవంబర్ 2023

# ఓటీటీలో దుమ్మురేపుతున్న సుస్మితాసేన్... టాప్10 మూవీస్, వెబ్ సీరీస్

## ఓటీటీలో మలయాళ సినిమాల హవా



కంటెంట్ బాగుంటే సినీ ప్రేక్షకులు ఎవరు నటించారు.. ఏంటి అనేది చూడరు.. అది సినిమానా.. సిరీసా అనేది కూడా పట్టించుకోరు. ఇక ప్రేక్షకులకు నచ్చితే బ్రహ్మరథం పట్టేస్తారు. ఇండియాలో టాప్ 10 ఓటీటీ ఒరిజినల్స్ లిస్టును రిలీజ్ చేసింది ప్రముఖ ఆర్మాక్స్ మీడియా సంస్థ. ఆ లిస్టులో టాప్ 10 చిత్రాలు, వెబ్ సిరిసులు ఉన్నాయి. అన్నింట్లో టాప్ 1 గా ఓ హాలీవుడ్ వెబ్ సిరీస్ నిలవగా.. రెండో స్థానంలో సుస్మితా సేన్ వెబ్ సిరీస్ నిలిచింది. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఇక టాప్ 1 ప్లేస్ లో మార్వేల్ సూపర్ హీరోస్ లో ఒకర్రైనా లోకి అందరికి తెలిసిందే. ది సూపర్ థోర్ తమ్ముడు అయిన లోకి.. ఆయన గురించి ఓ వెబ్ సిరీస్ హాట్ స్టార్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. ఇప్పటికే మొదటి సీజన్ కు మంచి రెస్పాన్స్ రావడంతో..లోకి సీజన్2 తెరకెక్కించారు. ఇక ఈ సీజన్ కూడా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. ఇక ఈ సీజన్ ను ఇండియాలో అత్యధిక మంది ఆదరిస్తున్నారు. టాప్ 10 ఒరిజినల్స్ లో లోకీ వెబ్ సిరీస్ టాప్ 1గా నిలిచింది.

టాప్ 2 ప్లేస్‌లో సుస్మీతా సేన్ నటించిన ఆర్య సీజన్ 3 నిలిచింది. ఇక మొదటి రెండు సీజన్స్ సక్సెస్ కావడంతో.. 3వ సీజన్ తెరకెక్కించారు. ఇది కూడా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. ఇక టాప్ 3 ప్లేస్ లో అస్పిరెంట్స్ సీజన్ 2 నిలిచింది. ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది.

ఇక టాప్ 4 లో కాలా పానీ వెబ్ సిరీస్ నిలిచింది. ఈ వెబ్ సిరీస్ ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. ఇక మొదటి సీజన్ కు మంచి రెస్పాన్స్ రావడంతో... కాలా పానీ 2 కూడా తెరకెక్కించాలని మేకర్స్ భావిస్తున్నారు. ఇక టాప్ 5లో స్కామ్ 2003 నిలిచింది. ఇప్పటికే స్కామ్ మొదటి సీజన్ కు మంచి ఆదరణ లభించగా.. స్కామ్ 2003కి కూడా సూపర్ రెస్పాన్స్ వస్తుంది. ఈ సీరిస్ సోనీలివ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది.

ఇక టాప్ 6లో సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ సిరీస్ నిలిచింది. ఈ సీరిస్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది. సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరక్కిన ఈ సిరీస్ కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇక ఈరోజే నెట్ ఫ్లిక్స్ వేదికగా రిలీజ్ అయిన ది రైల్వే మెన్ టాప్ 7లో నిలిచింది. భూపాల్ లో జరిగిన ప్రమాదం ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కింది. మాధవన్ నటించిన ఈ సీరిస్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ అయిన మొదటి రోజే టాప్ 7లో నిలవడం గమనార్హం.

టాలీవుడ్లో సుదీర్ఘ కాలంగా స్టార్ హీరోగా హవాను చూపిస్తూ.. ఈ మధ్య కాలంలో హిట్లు మీద హిట్లు కొడుతూ ఫుల్ ఫామ్‌తో దూసుకుపోతోన్నారు నటసింహ నందమూరి బాలకృష్ణ. ఈ జోష్లోనే మరిన్ని ప్రాజెక్టులు చేస్తున్నారు. అదే సమయంలో ఆహా సంస్థ కోసం ' ' అనే టాక్ షోను చేస్తోన్నారు. ఇప్పటికే రెండు సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ షో.. ఇప్పుడు మరో




దానితో వస్తోంది. తాజా సీజన్‌లో కొత్త ఎపిసోడ్ కోసం యానిమల్ టీమ్ వచ్చింది. ఇందులో విజయ్ దేవరకొండకు ర్ష్మిక కాల్ చేసింది. ఆ వివరాలేంటో మీరే చూడండి మరో సీజన్‌తో వచ్చిన బాలయ్య టాలీవుడ్ స్టార్ హీరో బాలకృాష్ణ హోస్ట్ చేస్తున్న' విజయవంతంగా రెండు సీజన్లను పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవలే మూడో దాన్ని కూడా ప్రారంభించారు. ఇందులో 'భగవంత్ కేసరి' టీమ్ సందడి చేసింది. ఈ ఎపిసోడ్కు అదిరిపోయే రెస్పాన్స్ లభించింది. ఫలితంగా మూడో సీజన్ గ్రాండ్గా మొదలైనట్లైంది.

యానిమల్ టీమ్తో మరొకటి: మూడో సీజన్లో భాగంగా షోలో 2వ ఎపిసోడ్లో పాల్గొనేందుకు గానూ 'యానిమల్' మూవీ టీమ్ వచ్చింది. తాజాగా ఈ ప్రోమోను విడుదల చేశారు. ముందుగా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాను.. ఆ తర్వాత హీరో రణ్బీర్ కపూర్కు అదిరిపోయే ఎలివేషన్ ఇచ్చి మరీ బాలయ్య ఆహ్వానించారు. తర్వాత రష్మిక మందన్నానూ తనదైన శైలిలో పిలిచారు.

**ఫ్లూటు జింక ముందు ఊదు:**తాజాగా వచ్చిన ప్రోమోలో వైల్డ్‌గా స్టేజ్ మీదకు వచ్చిన రణ్‌బీర్ కపూర్.. 'ఫ్లూటు జింక ముందు ఊదు.. సింహం ముందు కాదు' అని బాలయ్య డైలాగ్ చెప్పి అలరించాడు. ఆ తర్వాత వీళ్లిద్దరూ కలిసి ఓ హిందీ పాటకు డ్యాన్స్ కూడా చేశారు. కాసేపటి తర్వాత రణ్బీర్ కపూర్.. బాలకృష్ణ ఇంగ్లీష్ డైలాగును కూడా చెప్పాడు. అనంతరం 'పైసా వసూల్' పాటకు డ్యాన్స్ చేశారు.

సుకుమార్ ఒప్పుకున్నాడా:రష్మిక స్టేజ్ మీదకు వచ్చిన వెంటనే బాలయ్య డ్యాన్స్ చేసి 'నీతో మెలికలు తిరుగుతుంటే నా గుండె కూడా మెలికలు తిరుగుతోంది' అన్నారు. అనంతరం ఆమె ఏ సినిమాలు చేస్తుందని అడిగారు. అప్పుడు ర్ష్మిక లిస్టు చెప్పగా.. 'సుకుమార్ ఇవన్నీ చేయడానికి ఒప్పుకున్నాడా' అని బాలయ్య ప్రశ్నించారు. అప్పుడామె 'సుక్కూ సార్కు తెలుసు' అని వివరణ ఇచ్చింది. ఇద్దరిలో ఎవరు బాగున్నారు:' ' షోలో భాగంగా విజయ్ దేవరకొండతో పాటు తన ఫొటోను చూపించిన వెంటనే రణ్బీర్ కపూర్ 'సార్.. ఈ ఇద్దరిలో ఎవరు బెస్ట్ అని ర్ష్మికను అడగండి' అని బాలయ్యతో అన్నాడు. అప్పుడాయన రష్మిక ఈ ఇద్దరిలో ఎవరు బాగున్నారు చెప్పు' అని అడిగి ఇరికించేశారు. అప్పుడు రష్మిక మాత్రం సమాధానం చెప్పలేక సిగ్గుపడిపోయింది. విజయ్ దేవరకొండకు ఫోన్:' షోలో భాగంగా హోస్ట్ నందమూరి బాలకృాష్ణ అడగడంతో రష్మిక మందన్నా.. తన క్లోజ్ ఫ్రెండ్ విజయ్ దేవరకొండకు ఫోన్ కాల్ చేసింది.



# అమితాబ్ నటించిన 60 సినిమాల రీళ్ల రహస్యం




**పశ్చిమ ముంబయిలోని తన ఇంట్లో ప్రత్యేకంగా ఓ ఎయిర్ కండీషన్డ్ గదిని ఏర్పాటు చేసిన సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్, తాను నటించిన 60 సినిమాల రీళ్లను అందులో భద్రపరిచారు. కొన్ని దశాబ్దాలుగా ఆయన వాటిని కాపాడుకుంటూ వస్తున్నారు.**

ఐదేళ్ల కిందట అమితాబ్ బచ్చన్ ఆ సినిమాలన్నింటినీ ముంబయిలోని ఓ ఫిల్మ్ ఆర్కైవ్ కంపెనీకి అప్పగించారు. శివేంద్ర సింగ్ దుంగార్పూర్ ఆధ్వర్యంలోని ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ పాత సినిమాలను భద్రపరిచే కార్యక్రమానికి పూనుకుంది.

శివేంద్ర సింగ్ దుంగార్పూర్ సినిమాల నిర్మాణంతోపాటు, సినిమాలను భద్రపరిచే కార్యక్రమంలో చురుకుగా పని చేస్తుంటారు. ఆయన ఏర్పాటు చేసిన ఆర్కైవ్ టెంపరేచర్ కంట్రోల్లాంటి ఆధునిక సదుపాయాలతో పని చేస్తుంటుంది.

ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ అంతర్జాతీయ ప్రమాణాలున్న సంస్థ అని దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ మెచ్చుకున్నారు. అమితాబ్ బచ్చన్ దీనికి బ్రాండ్ అంబాసిడార్.



పాత సినిమా ప్రింట్లను రక్షించడానికి అమితాబ్ బచ్చన్ ఏళ్ల తరబడి కృూషి చేస్తున్నారు. ఈ సేవలకు గుర్తింపుగా ఈ ఏడాది 'ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ ఆర్కైవ్స్' అవార్డు ఆయనకు దక్కింది.

దర్శకులు క్రిస్టోఫర్ నోలన్, మార్టిన్ స్కోర్సెసె చేతుల మీదుగా అమితాబ్ ఈ అవార్డును అందుకుంటారు. క్రిస్టోఫర్, మార్టిన్లతోపాటు ఇంగ్మర్ బెర్గ్మన్, ఏగ్నెస్ వార్డా, జీన్ లుక్ గొడార్డ్లాంటి సినీ ప్రముఖులు గతంలో ఈ అవార్డును అందుకున్నారు.

*బాలీవుడ్ చిత్రాలపై రష్యన్లకు ఆసక్తి తగ్గుతోంది. ఎందుకంటే..*

*బాలీవుడ్ డాన్స్ మాస్టర్ 'ఏక్ దో తీన్..' ఫేమ్ సరోజ్ ఖాన్ మృతి...*

ఫొటో సోర్స్, ఫొటో క్యాప్షన్,

అనేక పాత సినిమాలు శిథిలావస్థలో ఉన్నాయి.

పాత సినిమాలు–అమితాబ్

పాత సినిమాలను భద్రపరిచే విషయంలో అమితాబ్ ఎంతో శ్రమించారు అన్నారు దుంగార్పూర్. సినిమా ప్రింట్లు పాడైపోవడంతో దిలీప్ కుమార్లాంటి పాత తరం నటుల సినిమాలలో కొన్నింటి తాను చూడలేకపోయానని అమితాబ్ బాధపడుతుంటారు అని దుంగార్పూర్ వెల్లడించారు.

భారతదేశంలో బాలీవుడ్ సహా పది సినిమా పరిశ్రమలున్నాయి. 36 భాషలలో ఏటా దాదాపు 2000 సినిమాలు నిర్మిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద సినిమా ఇండస్ట్రీగా భారతీయ చిత్ర పరిశ్రమ నిలిచింది.

అయితే ఇంత పెద్ద ఇండస్ట్రీ ఉన్నా, కేవలం రెండంటే రెండే సినిమా ఆర్కైవ్ సంస్థలు పని చేస్తున్నాయి. ఇందులో పుణెలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఫిల్మ్ ఆర్కైవ్ సంస్థ ఒకటికాగా, దుంగార్పూర్ నేతృూత్వంలో పని చేస్తున్న సంస్థ రెండోది. మనకున్న పరిశ్రమతో పోల్చినప్పుడు ఇవి ఏ మాత్రం సరిపోవు అన్నారు దుంగార్పూర్. **జోసెఫ్ విర్షింగ్:** బాలీవుడ్తో ప్రేమలో పడ్డ జర్మన్ సినిమాటోగ్రాఫర్

**బాలీవుడ్ సినిమాల్లో నడివయస్సు ప్రేమకు చోటేది?**

**భారతీయ సినిమాలను భద్రపరిచే పని రెండే సంస్థలు నిర్వహిస్తున్నాయి.**

**పాత సినిమాలు ఏమైపోతున్నాయి?**

దేశంలో తయారైన అనేక సినిమాలు దొరక్కుండా పోవడడానికి, పాడైపోవ డానికి సరైన సంరక్షణ పద్ధతులు లేకపోవడమే కారణం. భారతదేశపు మొదటి టాకీ సినిమా 'ఆలంఆరా'(1931), తొలి దేశీయ కలర్ సినిమా 'కిసాన్ కన్య' (1937) ఇప్పుడు ఎక్కడా దొరకడం లేదు.

కొత్త సినిమాల పరిస్థితి కూడా అంత మెరుగ్గా ఏమీ లేదు. స్వాతంత్ర పోరాట యోధురాలు లక్ష్మీ సెహగల్పై సాయి పరంజిపే 1977లో నిర్మించిన డాక్యుమెంటరీ, శ్యామ్ బెనగల్ నిర్మించిన భారత్ ఏక్ ఖోజ్ (1988) ఇప్పుడు అందుబాటులో లేవు.

2009లో నిర్మించిన మగధీర సినిమా నెగెటివ్ ఆరేళ్లలోనే కనిపించకుండా పోయిందని దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెలిపారు.

భారతదేశంలో తయారైన 1,138 మూకీ చిత్రాలలో కేవలం 29 మాత్రమే అందుబాటులో ఉన్నాయని దుంగార్పూర్ వెల్లడించారు. 1931–1950 మధ్య అప్పటి బాంబేలో తయారైన 2000 సినిమాలలో దాదాపు 80% చిత్రాల ప్రింట్లు ఇప్పుడు దొరకడం లేదు.

గత ఏడాది ముంబయిలోని ఓ గోడౌన్లో బస్తాలలో కట్టి మూలన పడేసి ఉన్న 200 సినిమాలను దుంగార్పూర్ బృూఎందం గుర్తించి సేకరించింది.

అందులో కొన్ని సినిమా ప్రింట్లు, కొన్ని నెగెటివ్లు ఉన్నాయి. ఎవరో సింపుల్గా వాటిని అక్కడ పడేశారు అన్నారు దుంగార్పూర్.

ఇవి మాత్రమే కాదు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఫిల్మ్ ఆర్కైవ్స్లో సుమారు 31,000 రీళ్లు పాడైపోవడమో, కనిపించకుండా పోవడమో జరిగిందని అధికారులే చెబుతున్నారు.

*జీరోగా మారినా.. జీవితం అంతమైపోదు: షారుఖ్ ఖాన్*

*మీరా చోప్రాపై ట్రోలింగ్కు జూనియర్ ఎన్టీఆర్ ఎందుకు స్పందించలేదు? ఈ కేసులో ఇప్పుడు ఏం జరుగనుంది?*

తొలితరానికి చెందిన చాలా భారతీయ సినిమాలు ఇప్పుడు అందుబాటులో లేవు.

**అగ్నికి ఆహుతి**


2003లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రభుత్వ ఆర్కైవ్లో ఉన్న సుమారు 600 సినిమాలు దెబ్బతిన్నాయి. 1913నాటి తొలి భారతీయ మూకీ చిత్రం 'రాజా హరిశ్చంద్ర'కు సంబంధించి అప్పటి వరకు అందుబాటులో ఉన్న కొన్ని ఒరిజినల్ రీళ్లు కూడా ఈ దెబ్బతిన్న వాటిలో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

మనం గతాన్ని గౌరవించాలి. అలా చేయాలంటే అలనాటి సినిమాలను జాగ్రత్తగా కాపాడుకోవాలి అన్నారు దర్శకుడు గౌతమ్ ఘోష్.

డిజిటల్ యుగం రాక ముందు సినిమా నెగెటివ్లను భద్రపరిచేవాళ్లు. ఆ నెగెటివ్ల డూప్లికేట్లతో తీసిన ప్రింట్లను ప్రదర్శనకు ఇచ్చేవారు.

అయితే 2014 నుంచి చాలా సినిమాలను రీళ్ల మీద చిత్రించడం మానేశారు. తమ లేబరేటరీలన్నీ డిజిటైజ్ అయ్యాక, చాలామంది నిర్వాహకులు తమ దగ్గరున్న పాత నెగెటివ్లను ఎందుకూ పనికి రానివిగా భావించి పారేశారని దుంగార్పూర్ అన్నారు. కెమెరాతో తీసిన ఒరిజినల్ నెగెటివ్లు ఇప్పుడు వస్తున్న డిజిటల్ ఫిల్మ్లకన్నా ఎక్కువ రిజల్యూషన్తో ఉంటాయి. కానీ అది వారికి తెలియదు అన్నారు దుంగార్పూర్.

ప్రస్తుతం ఎక్కువమంది సినిమా ప్రిజర్వేటర్లు(సంరక్షకులు) ప్రధానంగా సినిమా ప్రింట్లను సంరక్షించడంపైనే దృూష్టి పెట్టారు.



చాలా నష్టం జరిగిపోయింది. సినిమా, దాని చరిత్ర మీద అవగాహన కలిగించడానికి మేం చాలా ప్రయత్నించాం అన్నారు దుంగార్పూర్.

పాకిస్తాన్లో భారత టీవీ షోలు, సినిమాలను నిషేధిస్తే ఎవరికి లాభం...

సుశాంత్ సింగ్ రాజ్పుత్: ఎవరి అండా లేకుండా నింగికెగిసిన తార..





అర్ధంతరంగా నేల రాలడానికి కారణాలు ఏమిటి? బాధ్యులు ఎవరు?

**సంరక్షణపై ప్రత్యేక దృూష్టి**

గత ఆరేళ్లుగా దుంగార్పూర్ పాత సినిమాలను సంరక్షించడం, పునరుద్ధరిం చడంపై భారతదేశ వ్యాప్తంగా 300మందికి శిక్షణ ఇచ్చారు. అనేక వరా ష్ల నిర్వహించారు. ఆయన బృూఎందంలో ప్రపంచవ్యాప్తంగా ఫిల్మ్,మ్యూజియమ్ల సంరక్షణలో పనిచేసిన నిపుణులు ఉన్నారు.

ముంబయిలోని ఆ సంస్థ కార్యాలయంలో భారతదేశ వ్యాప్తంగా తయారైన సినిమాలలో టాప్–500 సినిమాలను ఇక్కడ భద్రపరిచారు.

ఇందులో ప్రముఖ దర్శకుడు సత్యజిత్ రే, ఇటాలియన్–అమెరికన్ డైరక్టర్ ఫ్రాంక్ కాప్రా నిర్మించిన అరుదైన రెండు 16ఎంఎం సినిమాలు కూడా ఉన్నాయి. ఇవికాక అనేక సినిమా ఫొటోలు, ఫొటో నెగెటివ్లు, పోస్టర్లను కూడా దుంగార్పూర్ భద్రపరిచారు.

సినిమాలను భద్రపరచాల్సిన అవసరాన్ని అమితాబ్ బచ్చన్ తరచూ ప్రస్తావిస్తుంటారు. భారతీయ సినిమాకు మా తరానికి చెందిన మహామహులు ఎంతో సేవ చేశారు. కానీ వారి చాలా చిత్రాలు కాలిపోవడమో, పాడైపోవడమో, చెత్తకుప్పల్లోకి వెళ్లడమో దురదృూష్టకరం. అని రెండేళ్ల కిందట కోల్కతాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా అమితాబ్ వ్యాఖ్యానించారు. భారతీయ సినీ వారసత్వం మనకు చాలా కొద్దిగానే మిగిలింది. ఉన్నదాన్ని కూడా జాగ్రత్తపడి కాపాడుకోకపోతే, మన ముందు తరాలు చిత్రించిన మన జీవితాలు మరో వందేళ్ల తర్వాత కనిపించకుండా పోతాయిఅన్నారాయన.

సూర్య చిత్ర

శుక్రవారం 24 నవంబర్ 2023

# లేడీ సూపర్‌స్టార్ సత్తా



లేడీ సూపర్ స్టార్ నయనతార ఓవైపు స్టార్ హీరోల చిత్రాలతో విజయఢంకా మ్రోగిస్తూనే మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటే ప్రయత్నం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అమ్మడు నటించిన చాలా సోలో చిత్రాలు బాక్సాఫీస్ ముందుకొచ్చాయి. కానీ ఆవేవి పెద్దగా సౌండింగ్ అయితే చెయ్యని సినిమాలే. హారర్ థ్రిల్లర్ జానర్ లో లేడీ సూపర్ స్టార్ చేసిన చిత్రాలు అంతగా మెప్పించలేదు. అయినా అమ్మడు మాత్రం పట్టు విడవడం లేదు. సోలోగానూ సత్తా చాటుతానంటూ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. థియేటర్ కి తన బ్రాండ్ తోనే జనాల్ని రప్పించాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తుంది. అందుకే బాక్సాఫీస్ వద్ద ఫలితాలతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తోంది. తాజాగా ల్యాండ్ మార్క్ 75వ చిత్రం గా 'అన్నపూర్ణి 'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అన్నింటిని పూర్తిచేసి డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈసినిమాకి థమన్ సింగీతం అందించడం విశేషం. ఇంతవరకూ థమన్ ఈ జానర్ చిత్రాలకు సంగీతం అందించలేదు. దీంతో థమన్ కిది కొత్త రకమైన ఎక్స్ పీరియన్స్ అనే చెప్పాలి. ప్రస్తుతం ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా అప్ డేట్ ని థమన్ అందించారు. ప్రస్తుతం తామంతా రీరికార్డింగ్ పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నామని...అంతా మారాథన్ లో మునిగిపో యమని తెలిపాడు. అలాగే సినిమా ఔట్ ఫుట్ బాగా వచ్చిందని..తప్పకుండా టీమ్ అందరి నమ్మకం నిజం అవుతుందని ధీమా వ్యక్తం చేసారు. చిత్ర యూనిట్ నుంచి లీకైన తొలి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఇదే. నయనతార ఎలాగూ ప్రచారంలో పాల్గొనదు కాబట్టి ఆమె నుంచి ఎలాంటి పీడ్ బ్యాక్ రాదు.

## ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

బాలీవుడ్ నటి భూమి పడ్నేకర్ ఆసుపత్రి పాలైంది. ఆసుపత్రి నుంచి బెడ్ మీద పడుకుని ఎన్న ఓ ఫోటోని షేర్ చేసి అభిమానుల్ని కంగారు పెట్టింది. అభిమానులు మీరు జాగ్రత్త అంటూ సూచనలు జారీ చేసింది. మరి భూమీ పడ్నేకర్ ఎందుకు ఆసుపత్రి పాలైంది? అభిమానులకు ఎందుకన్ని జాగ్రత్తలు చెబుతుందో తెలియాలంటే మ్యాటర్ లోకి వెళ్లాల్సిందే. అమ్మడు కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతుంది. డెంగ్యూ దోమకాటుకు గురై తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రిలో చేరింది. ప్రస్తుతం అక్కడే వైద్యం పొందుతుంది. ఈ సందర్భంగా సీజన్ లో జాగ్రత్త గా ఉండండని

# ఆసుపత్రిలో స్టార్ హీరోయిన్



అభిమానులకు మేసెజ్ పాస్ చేసింది. 'ఎనిమిది రోజులుగా నరకం అనుభవిస్తున్నా. కాలుష్య స్థాయిల కారణంగా డెంగ్యూ కేసులు భారీగా పెరిగిపోతున్నాయి. అభిమానులు మీరు జాగ్రత్తగా ఉండండి. ప్రజలంతా దోమల నివారిణిని ఉపయోగించండి. ఎనిమిది రోజుల తర్వాత ఇప్పుడే నెమ్మదిగా కోలుకుంటున్నా. శరీరానికి రోగనిరోధక శక్తి ఎంతో అవసరం. దాన్ని పెంచుకునే మార్గాలు అన్వేషించండి. అధిక కాలుష్య స్థాయిలు మన రోగనిరోధక శక్తిని చాలా వరకు దెబ్బతీస్తాయి. నాకు తెలిసిన కొంత మందికి ఇటీవల డెంగ్యూ వచ్చింది. కేసుల సంఖ్య గణణీయంగా పెరుగుతుంది' అని రాసుకొచ్చింది. అలాగే ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న డాక్టర్లకు..స్టాప్ కి కృాఎతజ్ఞతలు తెలియజేసింది. ముర్షే 8 దిన్ కా భారీ టార్చర్ దే దియా' అని పోస్టు క్యాప్షన్లో రాసుకొచ్చింది. 'ఈరోజే కొంచెం కోలుకున్నాను. అందుకే సెల్ఫీ ఫొటోలను షేర్ చేశాన'ని తెలిపింది. ప్రస్తుతం ఈ ఫోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. భూమి త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఈ బ్యూటీ సినిమాల సంగతి చూస్తే చివరిగా 'ది లేడీ కిల్లర్'.. 'థ్యాంక్యూ ఫర్ కమింగ్'లో కనిపించింది. ప్రస్తుతం 'మేరీ పత్నీ కా' రీమేక్ లో నటిస్తోంది. ఇందులో అర్జున్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు. మరో నాయికగా రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తోంది. ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నారు.

# శ్రీదేవి వారసత్వం స్పీడ్

చలనచిత్ర రంగంలో అతిలోకసుందరి శ్రీదేవికి ఎంతటి ప్రత్యేక స్థానం ఉందో తెలిసిందే. కేవలం నాలుగు సంవత్సరాల వయసులోనే తన సిన్ని జీవితాన్ని ప్రారంభించింది శ్రీదేవి. 'కందన్ కరునై' అనే తమిళ చిత్రంతో చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చింది. దాదావు 5 దశాబ్దాలుగా బాల నటిగా మెప్పించి ఆ తర్వాత అగ్ర హీరోయిన్ గా చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసింది. ఇక ఇప్పుడు ఆమె కూతుర్లు జాన్వి కపూర్, ఖుషి కపూర్ తల్లి అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. పెద్ద కూతురు జాన్వి కపూర్ ఇప్పటికే 'ధడక్' చిత్రంతో బాలీవుడ్ లో హీరోయిన్ గా అడుగు పెట్టింది. ప్రస్తుతం ఎన్టీఆర్ తో కలిసి 'దేవర' సినిమాతో టాలీవుడ్ అరంగేట్రం చేసేందుకు రెడీ అవుతోంది.

ఇదిలా ఉంటే శ్రీదేవి రెండో కుమార్తె ఖుషి కపూర్ కూడా బాలీవుడ్ లో హీరోయిన్ గా అడుగు పెట్టబోతోంది. ఆమె తొలి చిత్రం 'ది ఆర్చీస్' త్వరలోనే నేరుగా నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో విడుదల కాబోతోంది. తన మొదటి సినిమా ఇంకా విడుదల కాకముందే ఖుషి కపూర్ కోలీవుడ్ ఎంట్రీపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రముఖ కోలీవుడ్ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో అధర్వ సరసన హీరోయిన్ గా నటించేందుకు ఖుషి కపూర్ సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాలు సూచిస్తున్నాయి. ఆకాష్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంగీతం సమకూర్చడానికి కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ ఎంచుకు న్నారు మూవీ టీం. ఓవైపు అక్క జాన్వి కపూర్ తెలుగు సినిమాని ఎంచుకుంటే మరోవైపు



చెల్లి ఖుషి కపూర్ తమిళ సినిమా ఎంచు కుంది. వీళ్ళిద్దరు కనుక అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకో గలిగితే రాబోయే రోజుల్లో తల్లిలాగే సౌత్ ఇండస్ట్రీని శాసించడం ఖాయమని చెప్పొచ్చు. ఇక జాన్వికపూర్ 'దేవర' విషయానికొస్తే, ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరు గుతుంది. రీసెంట్ గా గోవా షెడ్యూల్లో జాన్వి కపూర్, ఎన్టీఆర్ లపై రొమాంటిక్ సాంగ్‌ని చిత్రీకరించినట్లు సమాచారం. ప్రజెంట్ ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతోంది. కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# పుష్ప2 జాతర గెటప్




పుష్ప 2 జాతర గెటప్.. దేవి లీక్స్ ఇప్పటికే కొన్ని లీక్స్ ద్వారా సినిమా హై రేంజ్ లో ఉండబోతోంది అని నేషనల్ అవార్డ్ వచ్చిన తర్వాత ప్రతి సీన్ పర్ఫెక్ట్ గా వచ్చేలా సుమారు మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. పుష్ప 2 జాతర గెటప్.. దేవి లీక్స్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 1 ద్వారా ఏ స్థాయిలో గుర్తింపు అందుకున్నాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బెస్ట్ యాక్టర్ గా జాతీయ అవార్డు కూడా రావడంతో ఇప్పుడు రాబోయే సెకండ్ పార్ట్ పై అంతకుమించి అనేలా అంచనాలు పెరిగిపోయాయి. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్లో రూపొందుతున్న ఈ సినిమాను వెండితెరపై ఎప్పుడు చూస్తామా అని అభిమానులు ఎంతో ఆతృాఎతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా మేకింగ్ విషయంలో సుకుమార్ తీసుకున్న జాగ్రత్తలు అన్ని ఇన్ని కాదు అని తెలుస్తుంది. ఇప్పటికే కొన్ని లీక్స్ ద్వారా సినిమా హై రేంజ్ లో ఉండబోతోంది అని నేషనల్ అవార్డ్ వచ్చిన తర్వాత ప్రతి సీన్ పర్ఫెక్ట్ గా వచ్చేలా సుమారు మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఒక విధంగా జాతీయ అవార్డు రావడంతో పుష్ప యూనిట్ పై మరింత బాధ్యత పెరిగింది. బెస్ట్ అవుట్ పుట్ వచ్చేది తెలుగులో వెయ్యి కోట్ల మార్కెట్ ను అందుకునేలా చేయాలని ఒక టార్గెట్ అయితే ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలుస్తుంది. ఇక రీసెంట్గా దేవిశ్రీప్రసాద్ అందించిన మరొక లీక్ ద్వారానే సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోయాయి. గంగమ్మ తల్లి జాతర సీన్ ఈ సినిమాలో చాలా హైలైట్ గా ఉండబోతుంది అని ఆ సీన్లో గంగమ్మ తల్లి గెటప్ లో అల్లు అర్జున్ పెర్ఫార్మెన్స్ పుష్ప 2 కే హైలైట్.. అవుతుంది అని దేవిశ్రీప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. బోయపాటి శ్రీను దీంతో ఒక్కసారిగా ఈ విషయం సోషల్ మీడియాలో కూడా మరింత వైరల్ గా మారిపోయింది. అల్లు అర్జున్ ఆ రేంజ్ లో కష్టపడ్డాడు అంటే దానికి తగ్గట్టుగా దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఎలా ఉంటుందో ఆలోచించుకోవచ్చు. మొత్తానికి ఈ సినిమాతో సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేయాలి అని సుకుమారి దేవి అల్లు అర్జున్ కాంబినేషన్ కసిగా కనిపిస్తోంది. ఇప్పటికే రామోజీ ఫిలిం సిటీలో జాతర సీన్స్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను పూర్తి చేశారు. ఇక షూటింగ్‌ను వీలైనంత త్వరగా పూర్తిచేసిప్రమోషన్స్ స్టార్ట్ చేయాలని అనుకుంటున్నారు. ఇక పుష్ప 2 సినిమాను వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయబోతున్న విషయం తెలిసిందే.

# చిరు బాలయ్య తరువాత వైష్ణవేనా?




ఉప్పెన సినిమా తో హీరోగా మెగా ఫ్యామిలీ నుంచి ఎంట్రీ ఇచ్చిన వైష్ణవ్ తేజ్ మొదటి సినిమా తోనే వంద కోట్ల క్లబ్ లో చేరాడు. అయితే ఆ తర్వాత చేసిన సినిమాలు కమర్షియల్ గా నిరాశ పరిచాయి. దాంతో ఈసారి ఎలాగైనా సక్సెస్ దక్కించుకోవాలనే పట్టుదలతో ఆదికేశవ సినిమా ను చేసిన విషయం తెల్సిందే. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత నాగ వంశీ నిర్మించడం జరిగింది. ఈ మధ్య కాలంలో సూపర్ హిట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను నిర్మించడం వల్ల మంచి బిజినెస్ ను ఆదికేశవ చేసిందని సమాచారం అందుతోంది. ఈ వారంలో విడుదల అవ్వబోతున్న ఆదికేశవ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. తాజాగా సినిమా ప్రమోషన్ లో భాగంగా నిర్మాత నాగ వంశీ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన చిరంజీవి వాల్తేరు వీరయ్య మరియు బాలకృాఎష్ణ వీర సింహా రెడ్డి సినిమాల రేంజ్ లో మాస్ సినిమా లు రాలేదు. ఏడాది ఆరంభంలో వచ్చిన ఆ రెండు సినిమాలు మాత్రమే మాస్ సినిమాలు. మధ్య లో పూర్తి స్థాయి మాస్ సినిమాలు రాకపోవడంతో ప్రేక్షకులు మాస్ సినిమాల కోసం ఎదురు చూస్తున్నారు. వాల్తేరు వీరయ్య మరియు వీర సింహారెడ్డి రేంజ్ లో మా ఆదికేశవ సినిమా మాస్ ఎలిమెంట్స్ ను కలిగి ఉంటుంది. మాస్ ఆడియన్స్ తో పాటు అన్ని వర్గాల వారిని మెప్పించే ఎలిమెంట్స్ ఈ సినిమా లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి 2023 లో చిరంజీవి, బాలయ్యల మాస్ సినిమాల తర్వాత వైష్ణవ్ తేజ్ ఆదికేశవ సినిమా మాత్రమే అసలైన మాస్ సినిమా అన్నట్లుగా నిర్మాత నాగ వంశీ పేర్కొన్నాడు. సినిమాల ప్రమోషన్ ల సమయంలో తమ సినిమా ఆహా ఓహో అంటూ నిర్మాతలు, దర్శకులు ఇతర యూనిట్ సభ్యులు మాట్లాడటం కామన్ విషయం. అయితే ఆదికేశవ సినిమా గురించి నిర్మాత నాగ వంశీ చేసిన మాస్ వ్యాఖ్యలు నిజమే అన్నట్టు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి సినిమా ఫలితం ఎలా ఉంటుంది అనేది మరో మూడు రోజుల్లో క్లారిటీ రానుంది.

# సలార్ ట్రైలర్‌కు పోటీగా డంకీ ఆయుధం

పాన్ ఇండియా హీరో ప్రభాస్, బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ మధ్య డిసెంబర్ మూడో వారంలో బిగ్గెస్ట్ బాక్సాఫీస్ ఫైట్ జరగబోతుంది. ఈ ఇద్దరు హీరోల సినిమాలు కేవలం ఒక్కరోజు గ్యాప్ లో థియేటర్స్ లో సందడి చేయనున్నాయి. దీంతో సోషల్ మీడియాలో ఇరు హీరోల ఫ్యాన్స్ మధ్య ఓ రేంజ్ లో వార్ జరుగుతోంది. ఈ ఏడాది పఠాన్, జవాన్ వంటి బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ ఫామ్ లో ఉన్న షారుక్ దెబ్బకి ప్రభాస్ పని అయిపోతుంది అని నార్త్ ఆడియన్స్ అంటుంటే.. సలార్ దెబ్బకి డంకీ గల్లంతు అవుతుందని ప్రభాస్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ రెండు సినిమాల్లో ఏది బాక్సాఫీస్ వద్ద పై చేయి సాధిస్తుంది? ఏ సినిమా ఎన్ని కోట్లు కలెక్ట్ చేస్తుంది? అనేది తెలియాలంటే డిసెంబర్ 21, 22 తేదీల వరకు వేచి చూడాల్సిందే. కాగా ఈ బాక్సాఫీస్ వార్ ని ఇంకాస్త హీట్ పెంచేందుకు సలార్ మూవీ నుంచి ట్రైలర్ విడుదలవుతుంటే, డంకీ నుంచి డ్రాప్ 2 పేరుతో ట్రైలర్ రిలీజ్ కానుంది. వీటిలో సలార్ ట్రైలర్ డిసెంబర్ 1న విడుదల కానున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు. దేవి లీక్స్ దీంతో ఇప్పటికే సలార్ ట్రైలర్ కండౌన్ స్టార్ట్ అయిపోయింది. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా అంతా సలార్ మేనియాలో ఉండగా తాజాగా ఆ ప్లేస్ లో డంకీ ట్రెండింగ్ లోకి వచ్చింది. డంకీ డ్రాఫ్ 2 నవంబర్ 22 న రిలీజ్ కానుంది అంటూ సోషల్ మీడియాలో ఓ ట్రెండ్ మొదలైంది. అయితే మేకర్స్ నుంచి దీనిపై ఇప్పటివరకు అఫీషియల్ అనౌన్స్మెంట్ లేదు. కానీ సలార్ ట్రైలర్ కౌంట్ డౌన్ ట్రెండ్ అవుతున్న సమయంలో డంకీ డ్రాప్ 2 కూడా ట్రెండ్ అవ్వడం చూస్తుంటే.. షారుక్ – ప్రభాస్ మధ్య బాక్సాఫీస్ వార్ కి ఈ ప్రమోషనల్ కంటెంట్స్ పునాది వేసినట్లయ్యింది. మరి ఈ బిగ్గెస్ట్ బాక్సాఫీస్ వార్ లో షారుక్ గెలుస్తాడా? లేక ప్రభాస్ గెలుస్తాడా? అనేది చూడాలి. ఇక 'డంకీ' విషయానికి వస్తే.. బాలీవుడ్లో అపజయం ఎరుగని దర్శకుడిగా పేరొందిన రాజ్ కుమార్ హిరానీ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నార్త్ లో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ సినిమా ఉండబోతోంది. ఇక సలార్ విషయానికి వస్తే, అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ చిత్రానికి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. చాలాకాలం తర్వాత ప్రభాస్ నటిస్తున్న యాక్షన్ మూవీ కావడంతో ఈ సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# రివ్యూలు సినిమాలపై ప్రభావం చూపవు

ప్రస్తుత కాలంలో రివ్యూలు సినిమాలపై ఎంతటి ప్రభావం చూపుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ముఖ్యంగా సోషల్ మీడియా బాగా వాడకంలో వచ్చినప్పటి నుంచి చాలామంది ఆడియన్స్ రివ్యూలు చూసే సినిమా చూసేందుకు థియేటర్స్‌కు వెళ్తున్నారు. ఆ రివ్యూలు ప్రింట్ మీడియాకు సంబంధించింది కావచ్చు, డిజిటల్ మీడియాకు సంబంధించింది కావచ్చు. సినిమాకి నెగిటివ్ రివ్యూ వస్తే కచ్చితంగా అవి కలెక్షన్స్ పై ప్రభావం చూపుతాయి. ఇదే విషయాన్ని ఇటీవల కొందరు తెలుగు నిర్మాతలు రివ్యూలు సినిమాలను చంపేస్తున్నాయని వ్యాఖ్యానించగా మరికొందరు తమకు రివ్యూ ముఖ్యం కాదని అభిప్రాయపడ్డారు. అయితే ఇదే విషయాన్ని కోలీవుడ్ వర్సటైల్ ఫిలిం మేకర్ వెట్రి మారన్ తనదైన శైలిలో ఓ ఉదాహరణతో మరి చెప్పాడు. తాజాగా తమిళ జర్నలిస్ట్ హోస్ట్ చేసిన రౌండ్ టేబుల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న వెట్రిమారన్ రివ్యూల గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రివ్యూలు బాక్స్ ఆఫీస్ వద్ద సినిమా పై ప్రభావం చూపుతాయని నేను అస్సలు అనుకోను. సుమారు ఏడు సంవత్సరాల క్రితం నేను నిర్మించిన ఒక సినిమాకి మంచి రివ్యూలు వచ్చాయి. కానీ ఆ సినిమా కేవలం రూ.1.5 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ నెగిటివ్ రివ్యూస్ వచ్చిన సినిమాకి మాత్రం తొమ్మిది కోట్లు వచ్చాయి. వాస్తవంగా చెప్పాలంటే రివ్యూలు, రేటింగ్ లు సినిమాలను ప్రభావితం చేయవు అంటూ చెప్పుకొచ్చారు వెట్రిమారన్. అదే సమయంలో కొంతమంది ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లు సినిమాకి మంచి సమీక్షలు అవసర మని చెప్పారని, ఎందుకంటే సినిమాకి మంచి రివ్యూస్ వస్తే యాక్టర్స్, ప్రొడ్యూసర్స్ తమ సినిమా గురించి బాధపడరని, సినిమా సరిగ్గా ఆడకపోయినా రివ్యూస్ తో తృాఎప్తిపడతారని రివ్యూస్, రేటింగ్స్ గురించి వెట్రిమారన్ మారన్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. దీంతో వెట్రిమారన్ చేసిన ఈ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా కోలీవుడ్లో 'ఆడుకాలం', 'వడ చెన్నై', :అసురన్' వంటి రస్టిక్ ఫిలిమ్స్ తో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెట్రిమారన్ ఇటీవల 'విడుతలై' పార్ట్-1 మూవీతో మరో సక్సెస్ అందుకున్నారు. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే పార్ట్-2 కూడా రాబోతోంది.




## గేమ్ ఛేంజర్ బుచ్చిబాబు.. ఇది పరిస్థితి

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ ఫినిష్ చేసుకొని ఈపాటికి విడుదల కూడా కావాల్సింది. కానీ సినిమా షూటింగ్ పనులు చాలా ఆలస్యంగా జరుగుతూ ఉండడంతో ఆ ప్రభావం చరణ్ తదుపరి సినిమాపై కూడా పడుతోంది. రామ్ చరణ్ తేజ్ ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబుతో కొత్త ప్రాజెక్టును ఏడాదిలో స్టార్ట్ చేయాలని అనుకున్నడు. ఉప్పెన సినిమా తర్వాత చాలా అవకాశాలు వచ్చినప్పటికీ కూడా దర్శకుడు బుచ్చిబాబు రామ్ చరణ్ కోసం ఏడాదికి పైన టైం తీసుకుని మరి ఎదురుచూస్తూ ఉన్నాడు. చేస్తే రామ్ చరణ్తో బిగ్ బడ్జెట్ సినిమా చేయాలని అతను చాలా గట్టిగా ఫిక్స్ అయ్యాడు. ఇక ఆ లోపు సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులతో పాటు స్క్రిప్ట్ ను మరింత బలంగా మార్చే పనిలో బిజీ అయ్యాడు. అయితే రామ్ చరణ్ తేజ్ అసలు ప్రణాళిక ఎలా ఉండబోతుంది గేమ్ ఛేంజర్ సినిమాను ఎప్పుడు పూర్తి చేస్తాడు అలాగే బుచ్చిబాబుతో చేయబోయే 16వ సినిమాను ఎప్పుడు మొదలుపెడతాడు అనేది ఇండస్ట్రీలో కూడా హాట్ టాపిక్ గా మారింది. ఇక లేటెస్ట్ గా వినిపిస్తున్న టాక్.ప్రకారం రామ్ చరణ్ తేజ్ ఈ ఏడాది చివరిలోపు గేమ్ ఛేంజర్ సినిమాను పూర్తిచేయాలని అనుకున్నాడు కానీ అది సాధ్యపడే అవకాశం అయితే కనిపించడం లేదు. ఇక షూటింగ్ చాలా బ్యాలెన్స్ ఉంది కాబట్టి 2024 ఫిబ్రవరి లోపు ఆ సినిమా పనులన్నీ కూడా పూర్తి చేయాలని అనుకుంటున్నాడు. ఇక ఆ తర్వాత ఒక నెల గ్యాప్ తీసుకొని బుచ్చిబాబు 16 సినిమా కోసం రాంచరణ్ సిద్ధమవుతాడు. అసలైతే ఇప్పుడు కూడా బుచ్చిబాబుతో సినిమా షూటింగ్ స్టార్ట్ చేయవచ్చు. కానీ ఆ సినిమాకు లుక్కు చాలావరకు డిఫరెంట్ గా ఉండబోతోంది. ప్రత్యేకంగా మెకోవర్ ఉండాలి కాబట్టి మళ్ళీ గేమ్ ఛేంజర్ సినిమాకు ఇబ్బంది అవుతుంది. అందుకే రామ్ చరణ్ బుచ్చిబాబు సినిమాను ఫ్రెష్ గా మొదలు పెట్టాలని అనుకుంటున్నాడు. ఇక ఆ సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాతనే మరొక ప్రాజెక్టు గురించి ఆలోచిస్తాడు అని తెలుస్తుంది. ఇక గేమ్ ఛేంజర్ సినిమా అయితే సమ్మర్ తర్వాత విడుదల కావచ్చు అని సమాచారం.




## త్రివిక్రమ్.. బన్నీ కోసం బరువైన కథ

రాజమౌళి తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో బాక్సాఫీస్ వద్ద బలమైన పట్టు సాధించిన దర్శకులలో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒకరు. అయితే ఆయన కంటే తక్కువ రేంజ్ లో ఉన్న దర్శకులు కూడా ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ లో సినిమాలు చేస్తున్నారు. కానీ టాలీవుడ్ ఇండస్ట్రీకి ఒక రాజ్ కుమార్ హిరని లాంటి బ్రాండ్ ఇమేజ్ సంపాదించుకున్న త్రివిక్రమ్ మాత్రం ఇంకా టాలీవుడ్ డోర్స్ దాటి బయటికి వెళ్లడం లేదు. అయితే ఈ దర్శకుడిని పాన్ ఇండియా రేంజ్ లో నిలబెట్టాలని అల్లు అర్జున్ ఎప్పుడో ఫిక్స్ అయ్యాడు. పుష్ప సినిమాతో ఎలాగైతే సుకుమార్ ను మరో రేంజ్ కు తీసుకు వెళ్ళాడో ఇప్పుడు త్రివిక్రమ్ ను కూడా అదే దారిలో నడిపించడానికి బన్నీ దారులు సిద్ధం చేస్తున్నాడు. పుష్ప సినిమా గ్రాండ్ సక్సెస్ కావడంతో అల్లు అర్జున్ పుష్ప 2 తర్వాత సినిమాలు కూడా అదే రేంజ్ లో ఉండాలి అని ఫిక్స్ అయ్యాడు. అయితే కేవలం రాజమౌళి లాంటి దర్శకుడిని కాకుండా డిఫరెంట్‌గా వేరే దర్శకులతో బన్నీ ఆ ప్రయోగాలు చేస్తూ ఉండడం విశేషం. ఇక సుకుమార్ పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ త్రివిక్రమ్ సినిమాను స్టార్ట్ చేయాలి అని ఆలోచనతో ఉన్నాడు. ఈ కాంబినేషన్ పై ఎప్పుడో క్లారిటీ కూడా ఇచ్చేశారు. అయితే స్క్రిప్ట్ ఎలా ఉండబోతుంది అనే విషయంలో ఇదివరకే కొన్ని గాసిప్స్ వచ్చాయి. ఈ సినిమా హిస్టారికల్ బ్యాక్ గ్రౌండ్ లో ఉండబోతుంది అన్నట్లు ఒక టాక్ వినిపించింది. అయితే ఇప్పుడు మళ్లీ మరొక కొత్త టాక్ వైరల్ గా మారింది. వీరి కాంబినేషన్లో రాబోయే సినిమా స్వాతంత్ర ఉద్యమం నేపథ్యంలో ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. స్వాతంత్రం రాకముందే కొన్ని అంశాలను అందులో హైలెట్ చేయబోతున్నట్లు సమాచారం. ఇక భారీ సెట్స్ మధ్యలో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా 300 కోట్ల బడ్జెట్ తో సినిమాను రూపొందించే అవకాశం ఉందట. త్రివిక్రమ్ అనుబంధ సంస్థ హారిక హాసిని ప్రొడక్షన్ లోనే ఈ సినిమా ఉండబోతుందని సమాచారం. అలాగే గీత ఆర్ట్స్ కూడా నిర్మాణ భాగంలో సహకారం అందించవచ్చుగా తెలుస్తోంది.



# సినిమాలు తగ్గినా రేంజ్ మాత్రం ఓ స్థాయిలో

హీరోయిన్ గా..బిగ్ బీ ఇంట కోడలిగా ఐశ్వర్యారాయ్ రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. నటిగా సినిమాలు తగ్గించినా మార్కెట్ లో డిమాండ్ మాత్రం పీక్స్ లోనే ఉంది. కరీనాకపూర్..దీపికా పదుకొణే ..కత్రినా కైఫ్ లాంటి భామలు రేసులో దూసుకుపోతున్నా...ఐశ్వర్య ఆ రేంజ్ సినిమాలు చేయకపోయినా! ప్రేక్షకాభిమానుల్లో ఎప్పటికీ సంథింగ్ స్పెషల్ అని వివిధ వేదికలపై చాటి చెబుతున్నారు. అంతర్జాతీయ వేదికలపై ఎంత మంది భామలు మెరిసినా?..ఐశ్వర్యారాయ్ డిజైనర్ దుస్తుల్లో కనిపించిందంటే ఆ ఉత్సాహమే వేరు. ఆ వేడుకకే వన్నె తీసుకొచ్చే అందం ఆమె సొంతం. అందుకే బ్రాండింగ్స్ విషయంలో ఐశ్వర్యారాయ్ డిమాండ్ అంతకంతకు పెరుగుతుందే? తప్ప తగ్గిన సందర్భం లేదు. కొన్ని రిపోర్టుల ప్రకారం ఐశ్వర్య నికర విలువ దాదావు రూ. 776 కోట్లుగా అంచనా వేయబడింది దేవి లీక్స్ దీంతో ఐశ్వర్యారాయ్ భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత సంపన్నరాలుగా నిలిచారు. పాత్ర ని బట్టి ఐశ్వర్యారాయ్ పారితోషికం తీసుకుంటారు. ఒక్కో సినిమాకి 10-12 కోట్లు తీసుకుంటున్నట్లు సమాచారం. అలాగే బ్రాండ్ ఎండార్స్మెంట్ల కోసం ఒక రోజు అసైన్మెంట్ కోసం రూ. 6-7 కోట్లు తీసుకుంటున్నారుట. ఇక ఐశ్వర్య కొన్ని అగ్ర భారతీయ -బహుళజాతి బ్రాండ్ ల్ని సైతం ప్రమోట్ చేసి ఏటా బాగానే ఆర్జిస్తున్నారు. పాజిబుల్ అనే పోషకాహార ఆధారిత హెల్త్కేర్ కంపెనీలో రూ. 5 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. అలాగే బెంగళూరులోని పర్యావరణ స్టార్టప్ అంబీలో కోట్ల రూపాయల పెట్టుబడితో భాగస్వామిగా ఉన్నారు. మామ గారు సొంత కంపెనీ అయిన ఏబీ సీఎల్ కార్యచరణ-పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు ఆమె చూసుకుంటున్నారు. విజ్రాక్ట్ ఇంటర్నేషనల్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఒప్పందం చేసుకుని భాగస్వామిగా మారారు. ఇలా రకరకాల వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతూ ఏటా ఆదాయం అంతకంతకు రెట్టింపు చేసుకుంటున్నారు. ఐశ్వర్యా రాయ్ సినిమాల్ని మంచిని ఆదాయం వ్యాపారంలో చూస్తున్నారు.



# పింక్‌లో తమన్నా

మిల్కీ బ్యూటీగా తనకంటూ ఒక ప్రత్యేకమైన స్టార్ ఇమేజ్ ను సంపాదించుకున్న తమన్నా ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో గ్లామర్ తోనే ఎక్కువ స్థాయిలో క్రేజ్ అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఈ బ్యూటీ ఎలాంటి స్టిల్ ఇచ్చినా కూడా ఆ ఫోటోలు నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. 2005 నుంచి ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఈ బ్యూటీ ఫెయిల్యూర్స్ సక్సెస్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకుంటుంది. ఇక ఇటీవల కాలంలో అయితే ఆమెకు పెద్దగా విజయాలు దక్కలేదు. అయినప్పటికీ కూడా సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు సినిమా అవకాశాలు బాగానే వస్తున్నాయి. ఒక విధంగా గ్లామర్ తోనే తన ఉనికిని చాటుకొనే ప్రయత్నం చేస్తోంది. కేవలం నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ తో కూడా ఆకట్టుకుంటోంది. ఇక అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యే విధంగా ఫోటోషూట్స్ కు వదులుతూ ఉంటుంది. 40 ఏళ్ళ హీరోయినా? రీసెంట్ గా స్టైలిష్ పింక్ డ్రెస్సులో కనిపించిన విధానం కుర్రాళ్ళ మనసును దోచేస్తుందే. గతంలో కూడా బ్యూటీ బికినీలలో కూడా కనిపించింది. కానీ ఈ స్టైలిష్ డ్రెస్సులో మాత్రం చాలా అందంగా ఉంది అంటూ అబ్బాయిలు పాజిటివ్ గా స్పందిస్తున్నారు. గ్లామర్ తో ఆకట్టుకోవడంలో ఆమె స్టైలే వేరు అని మరోసారి నిరూపించింది. ఇక ఈ బ్యూటీ సినిమాల విషయానికి వస్తే సక్సెస్ చూసే చాలా కాలం అయింది. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవితో భోళా శంకర్ అనే సినిమా చేసింది. ఆ సినిమా దారుణంగా డిజాస్టర్ అయిన విషయం తెలిసిందే. ఇక లస్ట్ స్టోరీస్ అనే వెబ్ సిరీస్ లో మాత్రం హీటెక్కించే పాత్రతో అందరికీ ఆ అస్వీకార్యాన్ని కలిగించింది. రొమాంటిక్ సన్నివేశాలలో కూడా తమన్నా స్టన్నింగ్ గ్లామర్ తో షాక్ ఇచ్చింది. ఇక జైలర్ సినిమాలో కూడా కనిపించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా అందులో కావాలయ్యా పాటతోనే మంచి క్రేజ్ అందుకుంది. రీసెంట్ గా మలయాళం లో బంద్ర అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం తమిళంలో అరన్మనై 4 సినిమా చేస్తోంది. అలాగే హిందీలో కూడా ఓ సినిమాలో నటిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ లో అయితే తమన్నాకు కి పెద్దగా అవకాశాలు లేవు. మరి తన గ్లామర్ తో అమ్మడు రాబోయే రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.



# వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌లో నాని, సల్మాన్ ఖాన్.. కామెంట్రీ మాత్రమే కాదు.. అంతకు మించి!



దేశ ప్రజలంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది.. ఒక్క నిమిషం కూడా ఫోన్ లు, టీవీలు పక్కన పెట్టకుండా సామాన్య ప్రజలంతా వరల్డ్ కప్ వైపే చూస్తున్నారు. ఇండియా కప్పు కొడుతుందా లేదా అని తెగ ఆసక్తిగా చూస్తుండగా.. వేలాది మంది నేరుగా మ్యాచ్ చూసేందుకు వెళ్లారు. ప్రస్తుతం అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ ను చూసేందుకు సామాన్య ప్రజలతో పాటు చాలా మంది సినీ సెలబ్రిటీలు కూడా వెళ్లారు. టాలీవుడ్, బాలీవుడ్ అనే తేడా లేకుండా అనేక మంది స్టేడియంలో సందడి చేస్తున్నారు. కొందరు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి మరీ రచ్చ చేస్తున్నారు.

ఇప్పటికే సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యామిలీతో కలిసి వెళ్లగా.. అఖిల్ అక్కినేని, విక్టరీ వెంకటేష్, న్యాచురల్ స్టార్ నానిలు కూడా వెళ్లారు. అలాగే బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, రణ్ వీర్ సింగ్, దీపికా పదుకొణె, అనుష్క శర్మ, అథియా శెట్టిలు కూడా స్టేడియంలో దర్శనం ఇచ్చారు. అయితే వీరంతా ఒక్కో చోట కూర్చొని కనిపించగా.. టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని, బాలీవుడ్ టాప్ హీరో సల్మాన్ ఖాన్ లు మాత్రం ఒకే ఫ్రేములో కనిపించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు వీరిద్దరూ కలిసి ఫొటోలు దిగారు.

అంతే కాదండోయ్ వీరిద్దరూ కలిసి కామెంటరీ రూంలో కూర్చొని ఆడియన్స్ ను ఎంటర్‌టైన్ చేస్తున్నారు. నాని తెలుగులో కామెంట్రీ చేస్తుంటే సల్మాన్ ఖాన్ హిందీలో కామెంట్రీ చేస్తున్నారు. ఈక్రమంలోనే వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోలు నెట్టింట ఫుల్ వైరల్ గా మారాయి. ఇద్దరూ సింగిల్ ఫ్రేములో కనిపిస్తుంటే చాలా బాగుందంటూ నెటిజెన్లు కామెంట్లు చేస్తున్నారు. కేవలం కామెంట్రీ మాత్రమే కాదండోయ్ వీరిద్దరూ సెపరేట్ గా చేసిన తాజా చిత్రాలను కూడా ప్రమోట్ చేసుకుంటున్నారు.

న్యాచురల్ స్టార్ నాని హీరోగా రాబోతున్న హాయ్ నాన్న చిత్రానికి వినూత్నంగా ప్రమోషన్లు చేస్తున్నారు. ఇటీవలే రాజకీయ నాయకుడిలా కనిపించి మేనిఫెస్టో అంటూ సినిమాకు సంబంధించిన విషయాలు చెప్పగా... తాజాగా వరల్డ్ కప్ మ్యాచ్ లో కామెంట్రీ చేస్తూ సనిమాను ప్రమోట్ చేసుకోవడం గమనార్హం. శౌర్యువ్ దర్శకత్వంలో మృాఎణాల్ ఠాకూర్ కథానాయికగా వైరా ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది

మరోవైపు సల్మాన్ ఖాన్ హీరోగా తాజాగా వచ్చిన చిత్రం టైగర్ 3. నవంబర్ 12వ తేదీన థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్ను వసూలు చేస్తున్న ఈ సినిమాను సల్మాన్ ఖాన్ ఇప్పటికీ ప్రమోట్ చేస్తున్నారు. ప్రస్తుతం వరల్డ్ కప్ మ్యాచ్ కోసం అహ్మదాబాద్ వెళ్లిన ఈయన.. స్టేడియంలో కామెంట్రీతో పాటు తన సినిమాను కూడా ప్రమోట్ చేసుకుంటున్నారట. ఓవైపు క్రికెట్ గురించి చెబుతూ.. మరోవైపు తన సినిమా గురించి కూడా ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారట.














మంగళవారం

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



షామా సికిందర్